


ఋణానందలహరి చదివినవారికి అప్పులుచేసే ట్రిక్కులు కొన్ని తెలియును. ఎన్నో స్ఫురించును. కాని ఒక చదివినవారి మీద యింకొక చదివినవారు యిందులో తాము ట్రిక్కులనుకున్నవి ప్రయోగించటం గిట్టుబాటైన పని కాజాలదు. ఒక చదవనివాడు ఇంకొక చదవనివాడు దగ్గిర ఈ ట్రిక్కులు తెలిసి ప్రయోగించే అవకాశం ఉండదు కనుక చెప్పేదేంలేదు. ఒక చదవనివాడు ఒక చదివినవాడిదగ్గిర ప్రయోగించటమూ అంతే కాబట్టి ఒక చదివినవాడు ఇంకో చదవనివాడిదగ్గిర ( ఉంటే) ప్రయోగించవచ్చు. కాని, అవి చెల్లుబడికాకపోవచ్చు. అందువల్ల ఒక చదివినవాడు ఇంకో చదివినవాడితో చేరినపుడు దీన్ని గురించి, ఇంకా యితర ఋణ వాక్యాల గురించీ కాసేపు మాట్లాడి, ఛలోక్తులాడి, చివర్ని సూటిగా అడిగేస్తే మంచిది. అప్పుదొరకడం, దొరక్కపోవడం వేరే సంగతి. ఇది చదివినవాడు ఒక సుబ్బరమైన అప్పారావును కేకేసుకొచ్చి ఓ అయిదురూపాయలు ఋణదక్షిణ ఇవ్వవలెను.

* * *